క్లుప్తంగా

ఘనంగా ప్రణవ్ జన్మదిన వేడుకలు

కమలాపూర్ : కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వొడితల ప్రణవ్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ శ్రేణులు గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ వద్ద కేక్ కట్‌చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం హుజూరాబాద్‌లో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు. టీపీసీసీ ఓబీసీ కో ఆర్డినేటర్ తవుటం రవీందర్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గుండవు చరణ్‌పటేల్, డాక్టర్ మౌటం కుమారస్వామి, బొల్లం రాజిరెడ్డి, పుల్లూరి శ్రీనివాసరావు, నారాయణరెడ్డి, మాట్ల రవీందర్, కెత్తె రవి, కొండ తిరుపతి, వాసాల శ్రీనివాస్, కెత్తె విజేందర్, దూడ శ్రీకాంత్, ధర్మల సదానందం, సముద్రాల కృష్ణ, యుగేందర్ పాల్గొన్నారు.

ప్రశాంత్ జన్మదిన వేడుకలు

శాయంపేట : మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి తనయుడు, బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు సిరికొండ ప్రశాంత్ జన్మదిన వేడుకలను సిరికొండ యువసేన ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. పీఏసీఎస్ డైరెక్టర్ బగ్గి రమేశ్, నాయకులు పోతు రామణారెడ్డి, నిమ్మల మహేందర్, గౌస్, రాకేశ్, విజయ్, అశోక్, రమేశ్, అరవింద్ పాల్గొన్నారు.

వెంకటాపూర్‌లో భజన

ఐనవోలు : మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో తిరుమల తిరుపతి దేవస్థాన ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో గురువారం భజన నిర్వహించినట్లు మండల ఇన్‌చార్జ్ కో ఆర్డినేటర్ అమరవాది సారంగపాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక భజన మండలి అధ్యక్షుడు రాజోజు వీరచారి, ముక్కముల శ్రీనివాస్, మేటీ బాబురావు, రాయినేని పరమేశ్, దామెరగిద్దె నేతాజీ, కంచర్ల మల్లికార్జున్, బాబురావు, లక్ష్మయ్య, కొత్తపల్లి కుమార్, భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

కేరళ బాధితులకు విరాళం



ఐనవోలు : కేరళ రాష్ట్రంలోని వయనాడ్ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు ఇబ్బందులు పడుతున్న బాధితులకు సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. గురువారం వరకు రూ. 10 వేలు పోగు కాగా సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి, చుక్కయ్యకు అందించినట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య తెలిపారు. మండల కమిటీ సభ్యులు కొంకాల నారాయణరెడ్డి, సంపత్, మడిగె నాగరాజు, రాంకుమార్, కవిత, ఉప్పలయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

గీత కార్మికుడికి గాయాలు

ఆత్మకూరు : తాటిచెట్టుపై నుంచి కిందపడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ సంఘటన మండలంలోని చౌళ్లపల్లిలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చౌళ్లపల్లికి చెందిన గీత కార్మికుడు ఏరుకొండ తిరుపతి వృత్తిలో భాగంగా కల్లు తీసేందుకు తాటిచెట్టు ఎక్కాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు జారిపడగా కాళ్లు, చేతులు విరుగగా నడుముకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

ఎల్కతుర్తి : మద్యం మత్తులో క్రిమిసంహారక మందు తాగి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి గురువారం మృతిచెందాడు. ఈ సంఘటన మండలంలోని దామెర గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. ఎస్సై గోదారి రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. దామెర గ్రామానికి చెందిన మంతుర్తి అనిల్ (30) లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. పదేళ్లక్రితం వివాహం జరిగింది. కాగా కొంతకాలంగా తాగుడుకు బానిసయ్యాడు. ఈ క్రమంలో ఈనెల 10వ తేదీన మద్యం మత్తులో గుర్తుతెలియని క్రిమిసంహారక మందు తాగి ఇంట్లోకి వచ్చి పడిపోయాడు. వెంటనే కుటుంబ సభ్యులు గమనించి 108 వాహనంలో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న అనిల్.. పరిస్థితి విషమించి మృతిచెందినట్లు తెలిపారు. మృతుడి తండ్రి సమ్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మృతుడికి భార్య శైలజ, ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల చేయూత

ఐనవోలు : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న కొంతమంది పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి నగదు అందించారు. మార్నేని ఉదయభాను రావు రూ.15 వేలు, సముద్రాల సమ్మయ్య రూ.10,116, ఎలిగం శ్యాం 25 లీటర్ల కలర్ బాక్స్ అందించారు. అదే విధంగా వడిచర్ల శ్రీనివాస్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు కమల్‌హాసన్ 2023–24లో పదో తరగతిలో మొదటి మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారాలు అందించగా పుల్యాల రాజిరెడ్డి ఆటల పోటీలకు సంబంధించిన షీల్డ్‌లు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి తమవంతుగా సాయం అందించామన్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కమలాపూర్ : భారీ జెండాతో ర్యాలీ తీస్తున్న కేరళస్కూల్ విద్యార్థులు



పరకాల : జాతీయగీతాన్ని ఆలపిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత



ఎల్కతుర్తి : జాతీయగీతాన్ని ఆలపిస్తున్న సీఐ, పోలీసులు



దామెర : డిస్నీల్యాండ్ పాఠశాలలో..



మురిసిన మువ్వన్నెల జెండా

జిల్లా వ్యాప్తంగా గురువారం 78వ స్వాతంత్య్ర వేడుకలు అంబరాన్నంటాయి. పరకాల పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ నారాయణ, ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ కిశోర్‌కుమార్ జెండా ఆవిష్కరించి జాతీయగీతాన్ని ఆలపించారు. వివిధ మండల కేంద్రాల్లోని తహసీల్దార్ కార్యాలయాల్లో తహసీల్దార్లు, ఎంపీడీఓ కార్యాలయాల్లో ఎంపీడీఓలు, మండల ప్రత్యేక అధికారులు జెండా ఆవిష్కరించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయులు, రాజకీయ పార్టీ కార్యాలయాల్లో ఆయా పార్టీల మండల అధ్యక్షులు జాతీయ జెండాను ఎగురవేశారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

- సాక్షి నెట్‌వర్క్



ఆత్మకూరు : జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ జగన్‌మోహన్‌రెడ్డి



కమలాపూర్ : జెండా ఆవిష్కరిస్తున్న మండల ప్రత్యేకాధికారి రాంరెడ్డి



ధర్మసాగర్ : ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ప్రత్యేకాధికారి నాగపద్మజ



కమలాపూర్ : తహసీల్దార్ కార్యాలయంలో..



ఐనవోలు : జెండా ఆవిష్కరిస్తున్న విక్రమ్‌కుమార్



వేలేరు : తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ కోమి



ఎల్కతుర్తి : భీమదేవరపల్లిలో..



ధర్మసాగర్ : తహసీల్దార్ కార్యాలయంలో..



ఆత్మకూరు : మజీద్‌వాడలో



పరకాల : వేషధారణలో బిట్స్ విద్యార్థులు



శాయంపేట : పోలీస్ స్టేషన్‌లో..

బాధిత కుటుంబాలకు అండగా ఉంటా

ఆత్మకూరు : మండలంలో వివిధ కారణాలతో మృతిచెందిన వారి కుటుంబాలకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గుడెప్పాడ్‌లో ఇటీవల మృతిచెందిన ఓరుగంటి సమ్మక్క, బలబద్ర భవాని, అక్కంపేటలో ఎరుకల రాజు, జన్ను ఆనంద్, కడుదుల సంపత్, పెద్దాపూర్‌లో మోతె సమ్మయ్య, ధర్మపురి ప్రవీణ్‌గౌడ్ కుటుంబాలను గురువారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా కొంత ఆర్థికసాయం అందించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు గండు రాము, శ్రీనివాస్‌రెడ్డి, సారంగపాణి పాల్గొన్నారు.

దామెర : మండలంలోని ఊరుగొండకు చెందిన రాగిడి మల్లమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి ఆమె భౌతికకాయానికి నివాళులర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు.

‘ఉత్తమ సేవకులకు దక్కిన గౌరవం’



శాయంపేట : సీఐ రంజిత్‌రావుకు ప్రశంసపత్రం అందజేస్తున్న మంత్రి కొండా సురేఖ, ఎంపీ కావ్య, సీపీ అంబర్‌కిశోర్ ఝూ



ఆత్మకూరు : ప్రశంసపత్రం అందుకుంటున్న బీఎస్‌రెడ్డి



పరకాల : ప్రశంసపత్రం అందుకుంటున్న రబ్బానీ



వేలేరు : ప్రశంసపత్రం అందుకుంటున్న వెంకటేశ్వర్లు



నడికూడ : ప్రశంసపత్రం అందుకుంటున్న హెచ్‌ఈఓ రాజ్‌కుమార్

శాయంపేట / వేలేరు / నడికూడ / ఆత్మకూరు / హన్మకొండ (పరకాల) : పోలీస్‌శాఖలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను శాయంపేట సీఐ రంజిత్‌రావు ఉత్తమ పురస్కారాన్ని అందుకున్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గురువారం హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన వేడుకల్లో దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, ఎంపీ కడియం కావ్య, సీపీ అంబర్ కిశోర్ ఝూ, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పురస్కారాన్ని అందించారు. అలాగే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న ప్రసాద్, ఎంపీడీఓ కార్యాయలంలో టైపిస్టుగా పనిచేస్తున్న శరత్‌కుమార్, సురేఖ మండల సమాఖ్యలో సీసీగా పనిచేస్తున్న విజయ్‌కుమార్ ఉత్తమ పురస్కారాలు అందుకున్నారు. అలాగే వేలేరు మండలంలోని పీచర గ్రామపంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి, మండల పరిషత్ కార్యాలయం టైపిస్ట్ సీహెచ్.రవీందర్, హెడ్ కానిస్టేబుల్ గడిల వెంకటేశ్వర్లు ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు. అదే విధంగా నడికూడ మండలంలోని రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్‌ఈఓగా విధులు నిర్వర్తిస్తున్న శిలగాని రాజకుమార్ ప్రశంస పత్రం అందుకున్నారు. అలాగే పరకాల పోలీస్‌స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వర్తిస్తున్న మహమ్మద్ రబ్బానీ ప్రశంస పత్రం అందుకున్నారు. అదే విధంగా ఆత్మకూరు తహసీల్దార్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బీ.ఎస్.రెడ్డి ప్రశంస పత్రాలు అందుకున్నారు. పలువురు వారిని అభినందించారు.

ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం



హన్మకొండ చౌరస్తా: మాట్లాడుతున్న రమేష్



అభివాదం చేస్తున్న యూనియన్ నేతలు

హన్మకొండ చౌరస్తా: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ఐక్యంగా ప్రతిఘటించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ పిలుపునిచ్చారు. హనుమకొండ చౌరస్తాలో రాత్రి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి జనజాగరణ సభ జరిగింది. రాత్రి 9గంటలకు ప్రారంభమైన సభ అర్ధరాత్రి వరకు కొనసాగింది. కళాకారులు ఆటపాటలతో సభా ప్రాంగణం మారుమోగింది. ఈ సభకు వాసుదేవ రెడ్డి, ఉప్పలయ్య అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా రమేష్ మాట్లాడారు. గడిచిన 11 ఏళ్లలో ప్రజా సంపదను లూటీ చేస్తూ కార్పొరేట్ శక్తులకు కేంద్రం కట్టబెడుతోందని ధ్వజమెత్తారు. సభలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొట్ల చక్రపాణి, పలు సంఘాల బాధ్యులు రాములు, దీప, వీరన్న, తిరుపతి, వెంకట్, పర్వతాలు, కుమారస్వామి, అశోక్, సంపత్ పాల్గొన్నారు.

కార్మిక హక్కులను కాపాడుకుందాం..

ఖిలా వరంగల్: క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్మిక హక్కులను కాపాడుకుందామని ఆల్ ట్రేడ్ యూనియన్స్ నేత, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గన్నారపు రమేష్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, నాయకులు కాసు మాధవి, పాశం రవి పిలునిచ్చారు. ఈమేరకు ఖిలా వరంగల్ మధ్యకోటలో ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో గురువారం జనజాగరణ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథులుగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా, కార్మికులకు వ్యతిరేకంగా బీజేపీ ప్రభుత్వం పాలన సాగిస్తోందని విమర్శించారు. శ్రీనివాస్, దయాకర్, యాదగిరి, జగదీశ్వర్, శ్యాంసుందర్, మాలోతు సాగర్, కందిక చెన్న కేశవులు, ఎండీ.యాకూబ్, దండు లక్ష్మణ్, గన్నాల ప్రభాకర్, యాకూబ్ పాషా, జుబేదా, అప్పాజీ పాల్గొన్నారు.

ముందస్తు రాఖీ వేడుకలు

హన్మకొండ (పరకాల) : రక్షబంధన్ వేడుకల్లో భాగంగా ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం పరకాల శాఖ నిర్వాహకురాలు బీ.కే విజయలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం ముందుస్తు రాఖీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డితో పాటు ఆలయ అర్చకులకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈనెల 19న స్థానిక బ్రాంచ్‌లో నిర్వహించనున్న వేడుకలకు హాజరుకావాలని కోరారు.

యాంటీ ర్యాగింగ్ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో యాంటీ ర్యాగింగ్ వాల్‌పోస్టర్లను పరిపాలన భవనంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి, ప్రొఫెసర్లు గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సురేష్‌లాల్, అకడమిక్ ఆడిట్ డీన్ ప్రొఫెసర్ హనుమంతు, స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ ప్రొఫెసర్ వెంకయ్య, కెమిస్ట్రీ విభాగం అధిపతి ప్రొఫెసర్ సవితాజ్యోత్స్న, కేయూ హాస్టళ్ల డైరెక్టర్ డాక్టర్ ఎల్‌పీ.రాజ్‌కుమార్, అకుట్ జనరల్ సెక్రటరీ డాక్టర్ మామిడాల ఇస్తారి, తదితరులు పాల్గొన్నారు.

కేయూ న్యూస్‌లెటర్ ‘వివేచన’ ఆవిష్కరణ

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ రూపొందించిన 19వ వాల్యూమ్ రెండో ఇష్యూ న్యూస్‌లెటర్ వివేచనను కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి, ప్రొఫెసర్లు గురువారం ఆవిష్కరించారు. ప్రతి ఆరు నెలలకొకసారి ఈ న్యూస్‌లెటర్ వివేచనను రూపొందిస్తున్నారు. కార్యక్రమంలో కేయూ యూజీసీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ మల్లికార్జున్‌రెడ్డి, లైబ్రరీ సైన్స్ విభాగం అధిపతి డాక్టర్ రాధికారాణి, ఇంగ్లిష్ విభాగం అధిపతి డాక్టర్ దీపాజ్యోతి, గణిత విభాగం అధిపతి భారవి శర్మ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్ పాల్గొన్నారు. కాగా, కేయూ ఎస్‌డీఎల్‌సీఈలో మిమిక్రీ కోర్సు పూర్తిచేసిన వారికి సర్టిఫికెట్లను అందించారు.

విద్యార్థులు చదువులో ఉన్నతంగా రాణించాలి



శాయంపేట : నగదు పురస్కారాలు అందజేస్తున్న దాతలు



వేలేరు : విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

శాయంపేట : విద్యార్థులు చదువులో ముందుండి ఉన్నతంగా రాణించాలని పలువురు దాతలు సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో 2023–24 విద్యా సంవత్సరంలో పదోతరగతిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని బాసాని సుదర్శన్ స్మారకార్థం ఆయన సోదరుడు సుబ్రమణ్యం నగదు పురస్కారాలు అందించారు. పదోతరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన ఎస్.ధనుష్‌కు రూ.5వేలు అందించగా ద్వితీయ స్థానంలో నిలిచిన చరణ్‌కు దిడ్డి సాంబయ్య స్మారకార్థం ఆయన కుమారులు రమేశ్, ప్రభాకర్ రూ.4వేలు నగదు పురస్కారం అందించారు. అలాగే తృతీయ స్థానంలో నిలిచిన హరీశ్‌కు రూ.3వేలు నగదును సామల వీరేశం స్మారకార్థం ఆయన కుమారుడు సామల భిక్షపతి అందించారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని వర్షితకు రూ.5వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన భానుశ్రీకి రూ. 4వేలు, తృతీయ స్థానంలో నిలిచిన హారికకు రూ.3వేల నగదు పురస్కారాలను అందించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీలత, ఉపాధ్యాయులు అజీముల్లా, సదానందం, రాజబాబు, ప్రసాద్, పద్మ, ఉదయశ్రీ,కుమార్, ఉమా, లక్ష్మి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్లు అనురాధ, మామిడి తిరుపతమ్మ, సభ్యులు కవిత, అనిత, రాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

వేలేరులో..

వేలేరు : మండలంలోని పీచర ప్రభుత్వ పాఠశాలలో గురువారం మదర్ థెరిస్సా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పైండ్ల శ్రవణ్‌కుమార్ తన తండ్రి సంపత్ రెడ్డి జ్ఞాపకార్థం విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. మాజీ ఉపసర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు రమేశ్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మల్లన్న ఆలయంలో క్యూ కాంప్లెక్స్



స్థల పరిశీలన చేస్తున్న కనకదుర్గారావు

ఐనవోలు : ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామి ఆలయంలో భక్తుల క్యూ కాంప్లెక్స్ నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. ఈ మేరకు ఎండోమెంట్ సూపరింటెంట్ ఆఫ్ ఇంజనీర్ కనకదుర్గారావు ఇంజనీర్ల బృందంతో గురువారం మల్లన్న ఆలయాన్ని సందర్శించారు. ఆలయంలో భక్తుల రద్దీని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆలయంలో ఎల్లమ్మ దేవాలయం ఎనిమిది పిల్లర్లతో రూ.30 లక్షల అంచనా వ్యయంతో శాశ్వతంగా నిర్మించేలా రివైజ్డ్ ఎస్టిమేషన్‌తో ప్రణాళికలు సిద్ధం చేశామని, కల్యాణకట్ట నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. మల్లన్న భక్తుడు, దాత సర్వేశ్‌యాదవ్, రూ.10 లక్షల వ్యయంతో నిర్మించే కల్యాణకట్టకు, మరో భక్తుడు రామ ప్రభాకర్ ముందుకు వచ్చినట్లు ఆలయ ఈఓ అద్దంకి నాగేశ్వర్‌రావు తెలిపారు.

అటెన్షన్ ప్లీజ్



మురుగు నీటిని మళ్లించండి

శాయంపేట : మండల కేంద్రంలోని ప్రధాన వీధి నుంచి గ్రామ చివరి వరకు మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. రోడ్డు వెడల్పులో భాగంగా సైడ్ డ్రెయినేజీ పూర్తిగా దెబ్బతినగా ఇళ్ల నుంచి వస్తున్న మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని సైడ్ డ్రెయినేజీ నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి పేరు :
రత్నాకర్, పంచాయతీ కార్యదర్శి
ఫోన్‌నంబర్ : 9949567665

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



వేలేరు : మండలంలోని పీచర, మల్లికుదుర్ల గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు గురువారం ఆ పార్టీకి రాజీమానా చేశారు. అనంతరం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రాజయ్య, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరగా ఆపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. పోలు తిరుపతి, నార్లగిరి ప్రవీణ్‌లతో పాటు పలువురు బీఆర్ఎస్‌లో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ చాడ సరిత, మండల అధ్యక్షుడు మరిజె నర్సింగరావు, నాయకులు ఏలూరి వీరయ్య, జానీ, మెరుగు ప్రభాకర్‌రెడ్డి, మహేందర్ ఉన్నారు.